# తప్పక వస్తాను

ఒక్కరోజా పూవును చేతబట్టుకొని

తప్పకవస్తాను నీ చెంతకు

విచారించకు నేస్తం

ఊపిరిని ఏ ఉమ్మెత్తపూవుల వాసనలో కలిపేసి

నీ ఇంటిముందు. . ఏ నీపతరుచ్ఛాయలోనో

నిశ్చలంగా నిదురిస్తున్న నీ చెంతకు

ఒక్కరోజా పూవును చేతబట్టుకొని

తప్పకవస్తాను నీ చెంతకు

తలదగ్గరి తలపులదీపం ఆరిపోకముందే

నివాళి పుష్పగుచ్ఛాలు. . గుబాళిస్తుండగానే

బలవంతంగానైనా హృదయంలో

అగరొత్తులు వెలిగించుకొని

నీపల్లకీ లేచిపోకముందే. . నీహారిక లెత్తేందుకు

మెరుస్తున్న గాజుహృదయపు కుప్పెలో

విషాదం లాంటి. . విచారంలాంటి

ఒక్కనవ్వును మోగించుకొంటూ

ఒక్కరోజా పూవును చేతబట్టుకొని

తప్పకవస్తాను నీ చెంతకు

విచారించకు నేస్తం.

20.08.91